

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

సోమవారం 02- 06 - 2025

4 పేజీలు




# సేవా భావంతో డీలర్లు రేషన్ పంపిణీ చేయాలి....

- గత ప్రభుత్వంలో అక్రమాలకు ఇక చెల్లు.
- భగ్గేశ్వరంలో రేషన్ దుకాణం ను ప్రారంభించిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి రామానాయుడు.





**పాలకొల్లు, జూన్ 1,మనం ప్రతినిధి :** : రాష్ట్రంలో ఇకనుంచి రేషన్ దుకాణాల వద్ద పంపిణీ జరిగే రేషన్ సరుకులను సేవాభావంతో డీలర్లు అందజేయాలని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు లు తెలిపారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరిగిన,తూకం లో తేడాలు ఉన్న, ఎటువంటి ఫిర్యాదు వచ్చిన సంబంధిత డీలర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామంలో రేషన్ దుకాణమును ఇరువురు మంత్రులు ప్రారంభించారు. నియోజకవర్గంలో బియ్యంతో పాటు మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, అవినీతికి తావు లేకుండా కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా అమలవుతుందన్నారు.

పేద, మధ్యతరగతి వర్గాలకు ఇకనుంచి రేషన్ దుకాణాల్లోనే నిత్యవసర సరుకులు అందేలా వెసులుబాటు తీసుకొచ్చామన్నారు. గత జగన్ ప్రభుత్వంలో వ్యాను ద్వారా ఇంటి వద్దకే సరుకులు పంపిణీ విధానం అమలకు నోచుకోలేదన్నారు.వ్యాను ను ఒక సెంటర్లో నిలిపి అక్కడే అందరికీ పంపిణీ జరిగేది. రాకపోతే ఎగ్గొట్టేవారన్నారు.సరుకులు తీసుకోవాలంటే పనులు మానుకొని వ్యాను కోసం ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వచ్చేదని ఇక అటువంటి బాధలు ఉండవన్నారు.గత ప్రభుత్వంలో రేషన్ వ్యానుల పేరుతో బియ్యం అక్రమాలతోపాటు కోట్లాది రూపాయలు పక్కదోవకు మళ్లించారన్నారు.

చంద్రబాబు పేదలు మధ్యతరగతి వర్గాలకు ఎటువంటి బాధలు ఉండకూడదని రేషన్ దుకాణాల్లోనే సరుకులు పంపిణీకి నిర్ణయం తీసుకున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ విధానంతో రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని చెప్పారు.

నేటి నుంచి రేషన్ దుకాణాల్లోసరుకులు ఎప్పుడు కావాలంటే అప్పుడే తెచ్చుకోవచ్చున్నారు. 65 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేస్తామన్నారు.రాష్ట్రంలో 29 వేల 796 చౌక ధరల దుకాణాల ద్వారా కోటి 46 లక్షల మందికి సరుకుల లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులను గత టిడిపి ప్రభుత్వం లోనే జరిగాయని గత ప్రభుత్వ ఐదేళ్లలో రూపాయి పని నోచుకోలేదు అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో జరుగుతాయి అంటూ హామీ ఇచ్చారు.

**మా ఊరు భగ్గేశ్వరం- మంత్రి శ్రీనివాస వర్మ.**

మా ఊరు భగ్గేశ్వరం. నా తండ్రి ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగారు. ఉద్యోగంలో ఇచ్చిన భీమవరంలో స్థిరపడ్డాం. మా తాత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఏడేళ్లు జైలు శిక్షను అనుభవించారు. భగ్గేశ్వరం బాపిరాజుగా పేరు పొందారంటూ గ్రామం తో ఉన్న అనుబంధాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు. మా తాత, నాన్నల స్ఫూర్తితో ఈ ఊరి అభివృద్ధికి మంత్రి రామానాయుడు తో కలిసి పూర్తి సహకారం అందిస్తానంటూ హామీ ఇచ్చారు. ప్రధానంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు తాగునీరు, రోడ్లు, డ్రైన్లు వంటి వాటికి ప్రాధాన్యతను ఇస్తానన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గ ఎమ్మెల్యేలలో మంత్రి రామానాయుడు ముందుంటారని నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజలతో మమేకమై నిరంతరం పనిచేస్తారని కితాబిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో వైసిపి ప్రభుత్వం లో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా శ్రీ పద్మ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని, బోనం చినబాబు , ఎర్రం శెట్టి పద్మారావు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాస్ కాసకోటి వీరభద్రరావు, నిల్ల వీరభద్రం దొంగ బాబాయి, కుక్కలు దుర్గాప్రసాద్, కుక్కలు సత్యనారాయణ, పెచ్చెట్టి నాని, అంద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామికి మల్లెలతో ప్రత్యేక అలంకారం పూజలు





**దజగ్గయ్యపేట జూన్ 1 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని వి ఎస్ పి క్వార్టర్స్ ప్రాంగణంలో కల శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి మల్లెపూలతో ప్రత్యేక అలంకారాన్ని నిర్వహించారు. శనివారం రాత్రి వి ఎస్ పి పూర్వ ఉద్యోగి పి ఆర్ కె రాజు, హేమలత దంపతుల ద్రవ్య సహాయంతో స్వామివారికి మల్లెలు తో ప్రత్యేక అలంకారాన్ని పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకారాన్నిపూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా జే ఎ ల్ ఎం ఇంచార్జ్ కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.ఈ కార్యక్రమంలో వి ఎస్ పి ఉద్యోగ ప్రముఖులు జె వి ఎస్ డి ప్రసాద్ , పి సూర్యనారాయణ రాజు, వి ఆంజనేయులు తదితర ప్రముఖులుపెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో యోగాంధ్ర



**విజయవాడ జూన్ 1 మనం ప్రతినిధి** : ఆదివారం విజయవాడ గురునానక్ నగర్ లోని సత్యం యోగాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులకు యోగాలయ గురువు శ్రీ ధారణ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యోగా యొక్క విశిష్టతను తెలియజేయుచు నిత్యము యోగ సాధన చేయుట ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడమే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంపొందించుకుని ఆరోగ్యంగానూ ఆనందంగానూ మానవుల జీవన విధానంలో విశిష్టమైన మార్పును తీసుకురాగలదని శారీరకముగాను మానసికముగాను యోగా మానవులకు ఎంతగానో ఉప యుక్తముగా ఉంటుందని తెలియజేశారు. యోగా అనేది మన భారతీయ ప్రాచీన ఋషులు ప్రపంచానికి అందించిన వరము అని పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులచే యోగాసనములు సాధన చేయించినారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎ శ్యామ్ మనోహర్, కృష్ణాజిల్లా సహకార అధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి విజయవాడ విభాగ సహకార అధికారి పి కిరణ్ కుమార్ కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్ రంగబాబు తో పాటుగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల యూనియన్ నాయకులు ఎ ఆంజనేయ ప్రసాద్ (రాజా)సహకార శాఖ ఉద్యోగుల యూనియన్ నాయకులు జి బుచ్చయ్య చౌదరి,జి శ్రీనివాసరావు, దాదాపుగా వందమంది కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగులు పాల్గొని యోగ సాధన చేసినారు.

## చౌక ధరల దుకాణాలే మేలు : ఎమ్మెల్సీ జయమంగళ

### నిత్యవసరాలు దుకాణాల వద్దనే పంపిణీ చేస్తాం

### రేషన్ షాప్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ





కైకలూరు, జూన్ 1,మనం న్యూస్ : స్థానిక కైకలూరు రిజిస్టర్ ఆఫీస్ పక్కన గల నిత్యవసర సరుకుల చౌక ధర దుకాణాల ( రేషన్ షాపును) ప్రారంభించి రేషన్ కార్డు సభ్యులకు రేషన్ పంపిణీ చేసిన శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జూన్ 1 తారీకు నుండి రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు చౌక ధర దుకాణాల వద్దనే పంపిణీ చేయబడుతుందని, ప్రతి నెల ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు రేషన్ షాపులో నిత్యవసర సరుకులు ఇస్తారని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 4 నుండి 8 గంటల వరకు రేషన్ షాప్ కు వెళ్లి రేషన్ తీసుకోవాల్సిందిగా కోరారు, కూటమి ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఎప్పుడు నిలుస్తుందని, రేషన్ సరుకులు దళారుల చేతుల్లోకి వెళ్ళకుండా మంచి నిర్ణయం తీసుకొని తిరిగి మరల రేషన్ షాపులను ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అలాగే వికలాంగులకు, వృద్ధులకు 65 సంవత్సరాల లోపు వారికి నిత్యవసర సరుకులు ఇంటి వద్దకే వచ్చి అందజేస్తామని, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా చౌక ధర దుకాణాల డీలర్లు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ లో దోపిడి పర్వం

- స్టార్ వన్,టు,త్రీ కేటగిరిలో స్టార్ ఫైవ్ ఫీజుల వసూళ్లు
- వసతుల కల్పనలో ప్రైవేటు స్కూళ్లు అంతంత మాత్రమే
- పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు
- ఫీజుల భారం మోయలేక ఉక్కిరి బిక్కిరవుతున్న తల్లిదండ్రులు
- ఎక్కడా అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం
- పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు




**రాజమహేంద్రవరం జూన్ 1 మనం న్యూస్ :** జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు. నామమాత్రంగా తనిఖీ చేస్తూ వదిలేస్తున్నారు. గుర్తింపు లేని పాఠశాలలపైనా చర్యలు చేపట్టడం లేదు. కొన్ని పాఠశాలలకు నోటిసులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. 2025-26 విద్యాసంవత్సరం ప్రభుత్వ స్కూల్స్ కి ఇంకా ఆరంభం కానప్పటికీ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేట్ స్కూల్స్ లో అడ్మిషన్స్ ప్రక్రియ 90శాతం పూర్తైపోయిందనే చెప్పుకోవచ్చు. స్టార్ కేటగిరి ప్రాతిపదికన ఫీజులు వసూలు చేయాల్సినప్పటికీ వన్, టూ, త్రీ కేటగిరీలో ఉన్న పలు పాఠశాలలు స్టార్ ఫైవ్ కేటగిరిని మించి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ప్రైవేట్ స్కూలు ఫీజులు వసూలు ఉన్నాయంటే ఏ స్థాయిలో విద్యా దోపిడీ జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పదివేల ప్రైవేట్ స్కూల్స్ ఉండగా ఒక్క స్కూలు కూడా స్టార్ ఫైవ్ క్యాటగిరి పొందలేదంటే స్కూల్స్ నిర్వహణ ఏ స్థాయిలో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబంధనలు మేరకు స్టార్ ఫైవ్ కేటగిరీలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఇరవై వేలు మించి ఉండకపోవచ్చు. కానీ రాజమహేంద్రవరం లో ఉన్న స్టార్ వన్, టూ,త్రీ కేటగిరీలో ఉన్న స్కూల్స్ నందు వసూలు చేస్తున్న ఫీజులు చూస్తుంటే సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు విద్య అనేది అందని ద్రాక్ష గానే మారిందని పలువురు వాపోతున్నారు. వసతుల కల్పనలో ప్రైవేటు స్కూళ్లు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ అధిక ఫీజులు వసూలు చేయడంలో స్టార్ 100 కేటగిరి ఇచ్చిన తక్కువేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పుస్తకాలు, నోట్‌బుక్‌లు, బ్యాగులు, స్కూల్ డ్రెస్ ల పేరుమీద భారీగా వసులు చేస్తున్నారు.

### అనుమతులు ఒకలా.. నిర్వహణ మరోలా

జిల్లాలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు కొన్ని తరగతులకే అనుమతులు తీసుకుని అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ అనుమతులు లేకుండా తరగతులను కొనసాగిస్తున్నారు. 10వ తరగతిలో వేరే పాఠశాలల పేరు మీద అనుమతులు తీసుకోవడం గాని ప్రైవేట్ క్యాండెట్‌గా పరీక్షలు రాయించడం లాంటివి చేస్తున్నారు. ఇదంతా విద్యాశాఖధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఈ వ్యవహారంలో ప్రతి సంవత్సరం భారీగానే చేతులు మారుతున్నాయి. నగరంలో పలు చోట్ల ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వాహకులు గుర్తింపు లేకుండానే పాఠశాలల నిర్వహణ చేస్తున్నారు.

### కనీస అర్హత లేని ఉపాధ్యాయులు..

ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ నందు విద్యాబోధన చేసే ఉపాధ్యాయులకు మినిమం డీఎస్సీ చేసి ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ స్కూల్స్ యాజమాన్యం టెన్త్ క్లాస్, ఇంటర్, డిగ్రీ క్వాలిఫికేషన్ తో ఉపాధ్యాయులుగా నియామకం చేపడుతున్నారు.

### కనీస సౌకర్యాలు కరువు..

తరగతి గదుల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. వెలుతురు, గాలితో పాటు శుభ్రత ఉండాలి. చాలా పాఠశాలల్లో రేకుల భవనాలే తరగతి గదులుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి వెలుతురు ఉండడంలేదు. పిల్లలకు ఆడుకోవడానికి కూడా గ్రౌండ్ లేదు. అనుమతుల సమయంలో విద్యాశాఖ చేతివాటం వల్ల విద్యార్థులకు క్రీడాసౌకర్యాలు ఎండమావిగా మారుతున్నాయి. అలాగే పాఠశాల యాజమాన్యాలు వారికి అనుకూలమైన వారిని పెట్టుకుని పేరెంట్స్ కమిటీల సమావేశాలను కాగితాలకే పరిమితం చేస్తున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గొల్లప్రోలు నగర పంచాయతీ అవినీతి తేనెతుట్ట






**గొల్లప్రోలు జూన్ 1 మనం న్యూస్ :** ఇటీవల గొల్లప్రోలు నగర పంచాయతీ అవినీతి తేనెతుట్టగా మారిందని పలువురు స్థానికులు ఆరోపిస్తు న్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో ఏపని చేయాల న్న కౌన్సిలర్ అనుమతులు లేనిదే గొల్లప్రోలునగరపంచాయతీ కార్యాలయంలో ఏ ఫైలు కదలదు. ఒకవేళ సామాన్యులకు పనులు జరగాలంటే చైర్మన్ హోదాలో చలామణి అవుతున్న కౌన్సిలర్ ని సంప్రదించడం తప్పడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు పట్టణ పరిధి ప్రాంతాలలో ఇంటినిర్మాణ%శీ% చేపట్టాలంటే ఆ కౌన్సిలర్ అనుమ తులు తప్పనిసరని లేకుంటే పను లు పూర్తి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పట్టణ పరిధిప్రాంతాలలోఅక్రమ నిర్మాణా లు అక్రమ లేఔట్లు కోకోల్లలు గా కౌన్సిలర్ అనుమతులతో పుట్టు కు వచ్చాయన్నారు. దీనిపై మనం తెలుగుజాతీయదినపత్రిక కథనా లతో మున్సిపల్ శాఖ అధికారు లు స్పందనతోటి పి ఓ టౌన్ ప్లానింగ్ అధికారి దీప్తి పై అధికారుల ఆదేశాల మేరకు అక్రమ లేఔట్లను గుర్తించి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గొల్లప్రోలు పట్టణం శివారు అక్రమ లేఔట్ లో ఫ్లెక్సీలు పెడితే సహిం చేది లేదని లేఅవుట్ నిర్వాహకు డు హెచ్చరించినట్లు ప్రాథమిక సమాచారం. లేఔట్ నిర్మించే ముందు నగర పంచాయతీలో 12 లక్షలు లావాదీవీలు జరిగినట్లు తెలుస్తుంది అలాగే మరో రియల్ వ్యాపారి కన్వర్షన్ అనుమతుల తో వెంచర్ పనులు జరుగుతుండ గా కౌన్సిలర్ మోకాలు అడ్డి ప్రయత్నించి వెంచర్లో 2 ప్లాట్లు డిమాండ్ చేసినట్లుగా ఆరోపణలు టిడిపి జనసేన కార్యకర్తల నుండి వినిపిస్తున్న మాట ఎట్టకేలకు మనం జాతీయ తెలుగు దినపత్రిక కథనాలతో కౌన్సిలర్ ముందు చూపులేని చర్యలు భహిర్గతం అవు తున్నాయి. సిసి రోడ్లు నిర్మాణాలలో అవినీతి అక్రమ కట్టడాలలో లేఔట్లలో ఇంటి ప్లాన్ అప్రోర్ ఒకటేమిటి ఒక్కొక్క దానికి ఒక్కొక్క రేటు పరిమితి లేకుండా వసూళ్లకు పాల్పడుతున్నాడని గొల్లప్రోలు కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జనసేన పార్టీ నాయకులు గుసగుసలు గట్టిగానే వినిపిస్తున్నాయి. దీనిపై మున్సిపల్ శాఖ అధికారులు తీగ లాగి డొంకను కదిలిస్తారా లేక ఇంకెందుకులే అని వదిలేస్తారా అన్న ప్రశ్న ప్రజలనువెంటాడుతు%శీ% ది. అధికారులుఎటువంటి చర్యలు చేపడతారో అని వేచి చూడాలంటున్నారు ప్రజలు.

## రేషన్ దుకాణలలో నిత్యావసర సరుకులు పంపిణీ
# ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట, కిర్లంపూడి జూన్ 1 :మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గంలోజగ్గంపేట మండలం జగ్గంపేట, కిర్లంపూడి మండలం సోమవరం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకులనుపాత పద్ధతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు.వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు.ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు.దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా బియ్యం, పంచదార తదితర వస్తువులు అందించాలని తూనికలు కొలతలలో గాని, ప్రజలకు రేషన్ ఇవ్వకపోయినా పీడీ యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను, లబ్ధిదారులు బియ్యం అమ్మితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అత్తులూరి నాగబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, ముండ్రు ఎర్రబాబు, వెంట్రా ప్రగడ రాంపండు, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కు ఎన్టీఆర్ స్మారక అవార్డు



**జగ్గంపేట జూన్ 1: మనం న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా విజయవాడ సిద్ధార్థ కళాశాల కళావేదికపై ఎక్సరే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వారు జగ్గంపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, లైన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్, ఆర్యవైశ్య సేవా సంఘం, వనిత క్లబ్, వాసవి క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక సేవలు చేస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)కు ఎన్టీఆర్ స్మారక అవార్డు ప్రముఖ సినీ నటులు నట కిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కొత్తకొండ బాబు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని పేదవారి కి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించిన ఆ మహనీయుడి స్మారక అవార్డు అందుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్న కొత్త కొండబాబుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజవర్గంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, సమాచార పౌర సరఫరాల శాఖ మంత్రి గొలుసు పా ర్థసారథి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దె రామ్మోహన్రావు, బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునెందుకే
### రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు.





**కొత్తపేట జూన్ 01 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని కొత్తపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఆదివారం ప్రారంభించారు. అందులో భాగంగా రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట గ్రామాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రేషన్ దుకాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని, ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్ధతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా చెయ్యడం జరుగుతుందన్నారు. ఎండీయూ వాహనాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని, ఇతర ప్రాంతాల్లో పనుల నిమిత్తం వెళ్లి సాయంత్రం వచ్చేలోపు ఎండీయూ వాహనం వచ్చి వెళ్లిపోయేదని అలాంటప్పుడు కొంతమంది ఆనెలలో తీసుకోలేని వారుకూడా ఉన్నారని చెప్పారు. అలాంటివి జరగకుండా ఉండేందుకే దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత




**కంచికచర్ల జూన్ 1 మనం న్యూస్:** సోమవారం జూన్ 2వ తారీఖు 33/11 కిలోవోల్ట్ మొగులూరు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కిలోవోల్ట్ మొగులూరు ఫీడర్ మీద అధికంగా పెరిగిన చెట్లు నరికివేత మరియు విద్యుత్ లైన్ల మరమ్మతులు చేయడం జరుగుతుందని. మరమ్మత్తుల కారణంచేత ఉదయం 7 గంటల నుండి 11:30 గంటల వరకు మొగులూరు గ్రామం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. ఈ విద్యుత్ అంతరాయంకుగాను మొగులూరు గ్రామ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ సహకరించగలరని విద్యుత్ శాఖ కంచికచర్ల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## అనాసాగరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నందిగామ టౌన్ జూన్ 1 మనం న్యూస్:** సోమవారం జూన్ 2వ తారీఖు 33/11 కిలోవోల్ట్ అనాసాగరం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కిలోవోల్ట్ హౌసింగ్ కాలనీ ఫీడర్ మీద అధికంగా పెరిగిన చెట్లు నరికివేత మరియు విద్యుత్ లైన్ల మరమ్మతులు చేయడం జరుగుతుందని. మరమ్మత్తుల కారణంచేత ఉదయం 7 గంటల నుండి 11:30 గంటల వరకు ఉమా కాలనీ, రమణ కాలనీ మరియు హైదరాబాద్ బైపాస్ రోడ్డు పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. ఈ విద్యుత్ అంతరాయంకుగాను ఉమా కాలనీ, రమణ కాలనీ మరియు హైదరాబాద్ బైపాస్ రోడ్డు పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ సహకరించగలరని విద్యుత్ శాఖ నందిగామ టౌన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## జీలుగుమిల్లిలో రేషన్ షాపును పునఃప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, జూన్ 1 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని రేషన్ షాపును ఆదివారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పునఃప్రారంభించారు.కూటమి ప్రభుత్వం ఇటీవలే రేషన్ ఎం.డి.యూ వాహనాలను రద్దుచేసి ఇకనుండి నాణ్యమైన రేషన్ సరుకులను నేరుగా రేషన్ షాపుల వద్ద పొందే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జూన్ 1 నుండి రేషన్ బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు కూడా తక్కువ ధరకు అందించనుంది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ప్రతీ ఒక్కరికి రేషన్ అందే విధంగా డీలర్లు ముందుకు సాగాలని అన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతులమీదుగా రేషన్ సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్,జనసేన,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము,సుంకవల్లి సాయి,సరిపల్లి సత్యనారాయణ రాజు,నాలి శ్రీను,రేషన్ డీలర్ తలారి సంధ్యారాణి,తలారి సతీష్,కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## ధన శైల రామాలయంలో వైభవంగా జరుగుతున్న ప్రతిష్ట మహోత్సవాలు
### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ దంపతులు





**జగ్గయ్యపేట జూన్ 1 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలోని చారిత్రక ప్రాశస్తంగల ధన శైల రామాలయం (పెద్దసీతారామాలయం)లో స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాల లో భాగంగాఆదివారం వైభవంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం ఉదయం కర్మాంగా స్నాపనం, నయనోమిలనం, సాయంత్రంశ య్యాదివాసం, తత్వాన్యాసహోమం, గ ర్త పూజ ,రత్నన్యాసం ,యంత్ర బింబస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ వారి సతీమణి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ యువ నేత శ్రీరామ్ చినబాబు, రామాలయ భక్త బృందం కమిటీ సభ్యులు పేరూరీ కోటేశ్వరరావు, దేవరశెట్టి రామకృష్ణ తుమ్మేపల్లి నరేంద్ర వారి సోదరులు మాజీ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, శ్రీరామ్ కృష్ణ పవన్ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**నేడే ప్రతిష్టా మహోత్సవం**

పట్టణంలోని ధన శైల రామాలయంలో ఆలయ పునర్ నిర్మాణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల 06 నిమిషాలకు మఖా నక్షత్ర మిధున లగ్న ముహూర్తంలో స్వామివారి మహా కుంభ ప్రోక్షణ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రధమ ఆరాధన అనంతరం శాంతి కళ్యాణం నివేదన మంగళ నిరంజన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి పాల్గొని భక్తులకు అనుగ్రహభాషన చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ



**కాట్రేనికోన జూన్ 1 మనం ప్రతినిధి :** నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందని తహసీల్దార్ సునిల్ కుమార్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి ఈ కార్యక్రమాన్ని పునః ప్రారంభం చేయడం జరిగిందని అయన తెలిపారు.. ఆదివారం తహసీల్దార్ సునిల్ కుమార్, టీడీపీ నాయకులు నాగిడి నాగేశ్వరావు, నడింపల్లి సుబ్బరాజు లు కలిసి రేషన్ పంపిణి కార్యక్రమం ను కాట్రేనికోన లో ప్రారంభించారు. ప్రతినెలా ఒకటవ తేదీ నుండి 15వ తారీఖు తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందని వారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు టిడిపి మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు తాసిల్దార్ సునీల్ కుమార్, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, నీటి సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల వెంకటరమణ, మోటమర్రి సత్యనారాయణమూర్తి, సుంకర బుజ్జి, గుత్తుల సూరిబాబు, బొక్క చిన్న,బాబి, రేషన్ డీలర్లు సానబోయిన నాగేశ్వరరావు, మట్టపర్తి చిన్నాజీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

మనం

సోమవారం 02 - 06 - 2025

## ఇంటింటికి బియ్యం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు

### జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి



**కొత్తపేట జూన్ 1 మనం న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా, తెలుగుదేశం అధికార ప్రతినిధి మీడియా తో మాట్లాడుతూ, గత వైసీపీ పాలనలో ఇంటింటికి నిత్యవసర వస్తువులు అంటూ రేషన్ బళ్లను పెట్టి, రేషన్ కోసం గంటల తరబడి రేషనుదారులను వీధుల్లో క్యూల్లో నిలబెట్టారని, బియ్యం కోసం ఉపాధి పనులు మానుకొని సామాన్యులు వేచి చూసే పరిస్థితి తీసుకు వచ్చారన్నారు. రేషన్ దుకాణాలు అందుబాటులో ఉన్నా, వాటిని డమ్మీ చేసి రేషన్ బండ్ల పేరిట ప్రజాదనాన్ని దుర్వినియోగం చేసారని, కొందరు అయితే ఆ బియ్యాన్ని అక్రమమార్గంలో తరలించి సొమ్ము చేసుకునేవాన్నారు. గత వైసిపి పాలనలో దాదాపు 1200 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, దీన్ని గ్రహించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికే రేషన్ వాహనాలను తీసివేసి నేరుగా డీలర్లు ద్వారా బియ్యం తదితర వస్తువులు ప్రజలకు అందించే ఏర్పాటు చేశారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరిచి, , ఇంకా మెరుగైన బియ్యాన్ని అందించి రేషన్ దారులు అవసరాలను ఈ ప్రభుత్వం త్వరలో తీర్చనుందని అయన తెలిపారు.

## ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన గారపాటి



**ఆలమూరు జూన్ 1 మనం న్యూస్ :** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆలమూరు మండలం పెదపళ్ల కు చెందిన గారపాటి శ్రీనివాస్ చౌదరి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో జరిగిన జాతీయ ఎన్ హెచ్ ఆర్ సి సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గారపాటి బాధ్యతలు తీసుకున్నారు. గారపాటి శ్రీనివాస్ చౌదరి ప్రస్తుతం ఆలమూరు మండలం చింతలూరు సాగునీటి సంఘ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఈయన చేస్తున్న పలు కార్యక్రమాలను గుర్తించి ఎన్ హెచ్ ఆర్ సి లో కీలక పదవి ఇవ్వాలని నిర్ణయించి ఈ మేరకు ఆయనకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. దీనిలో భాగంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ ఆర్ సి ప్రతినిధులు పోలిశెట్టి బాల వెంకట కోటేశ్వరరావు పిడుగు బాబురావు అబ్దుల్ గఫర్ షేక్ దొంకెన అనూష తదితరులు పాల్గొన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి ఉపాధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ చౌదరిని పలువురు నాయకులు అధికారులు అభినందించారు.

## ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కొయ్యలగూడెం జూన్ 1 మనం ప్రతినిధి :** మండలంలోని కొయ్యలగూడెం నందు రేషన్ సరుకులు పంపిణీ చేసిన కూటమి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అందజేసే నాణ్యమైన రేషన్ సరుకులను లబ్ధిదారులు అందరికీ సక్రమంగా అందచేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట రవి పేర్కొన్నారు.మండల కేంద్రమైన కొయ్యగూడెం పట్టణంలో రేషన్ షాపులు 7,8 వద్ద రేషన్ సరుకులు పంపిణీని కూటమి నాయకులతో కలిసి,తాసిల్దార్ చెల్లన్న దొర ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట రవి మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని, నడవలేనటువంటి వారికి నేరుగా వారి ఇంటికి వెళ్లి సరుకులను అందజేస్తారని తెలిపారు.ఎటువంటి అవకతవకలు లేకుండా రేషన్ విధానాన్ని డీలర్లంతా సక్రమంగా కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాల దేవి,జనసేన పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్,ముప్పిడి చినబాబు,సంకు మధుబాబు,గొలిశెట్టి శ్రీనివాస్,వీఆర్వో బట్టు వెంకటేశ్వరరావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నం వెంకటేశ్వరరావు




**పాలకొల్లు, జూన్ 1,మనం ప్రతి నిధి :** బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నం వెంకటేశ్వరరావుని నియమించినట్లు బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలో గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బి.సీ. లను చైతన్య పరచి బలమైన బి.సి. ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. మన ఉద్యమాల ద్వారనే హక్కులు, ఆత్మ గౌరవం స్వయం పాలన సాధ్యమౌతుందని బి.సీ.లు సామాజికంగా విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో అభివృద్ధి చెందాలని అందుకోసం ఐఖ్యత ఉద్యమాల ద్వారనే సాధ్యమని ఆయన తెలిపారు. ఇటీవల ఎప్రియల్ 30వ తేదీన కేంద్ర ప్రభుత్వం జనగణనలో బి.సి. కుల గణన చేస్తామని ప్రకటించడాన్ని బి.సి. చైతన్య వేదిక స్వాగతిస్తుంది. అలాగే కులగణకు సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఇ.డబ్ల్యూ. ఎస్. రిజర్వేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2025లో దేశ, రాష్ట్ర జనగణనలో బి.సి/ఓ.బి.సిల కులాలు నమోదు చేసి ఆ సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి. మండల్ కమీషన్ సిఫారసులు కేంద్ర స్థాయిలో పూర్తిగా అన్నీ అమలు దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. ఆంధ్రప్రదేశ్ లో మురళీధర రావు కమీషన్ సిఫారసుల మేరకు విద్యా, ఉద్యోగ రంగాలలో 52% వాటాకోసం మనం కృషి చేయాలి. ఇందుకోసం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో 69% పైగా రిజర్వేషన్లు వున్నాయని గుర్తించి, ఆ తరహాలోనే మన రాష్ట్రంలో అమలు చేయాలి. బి.సి/ఓ.బి.సి లకు రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులు సృష్టిస్తున్న క్రీమీలేయర్ విధానాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం స్పష్టమైన తన విధానాన్ని ప్రకటించాలి. ఓపెన్ కేటగిరీలో ఎంపికైన బి.సి / ఓ.బి.సి విద్యార్థులు, ఉద్యోగులను బి.సి / ఓ. బి.సి రిజర్వేషన్ కేటగిరిలో లెక్కించకుండా వారికి కేటాయించిన వాటా శాతాన్ని పూర్తిగా భర్తీ చేయాలి. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల విభాగంలోని ఆర్టికల్ 16 ప్రకారం బి.సి/ఓ.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలి. బి.సి/ఓ.బి.సి సామాజిక వర్గాలపై కుల వేధింపులు, దాడులు, అత్యాచారాలు ఆరికట్టేందుకు బి.సి (అత్యాచారాల నిరోధ) చట్టంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపకల్పన చేసి పటిష్టంగా అమలు చేయాలి. జి.డి.పి,జి.యస్.డి.పి లకు 50% పైగా ఆదాయ నిధులను సమకూరుస్తున్న బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వార్షిక బడ్జెట్లలో 50% నిధుల వాటా కేటాయించాలి. వృత్తి కులాలకు ప్రత్యేక ఆర్థిక కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలి. బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం, భీమా సౌకర్యాలు కల్పించి,సమస్త ఆర్థికవనరుల్లో 50% వాటా మరియు ప్రత్యేకించి వృత్తి ఆర్థిక రంగాలలో నూటికి 100% ప్రాతినిధ్య వాటా అమలు చేయాలని,బి.సి/ఓ.బి.సి సమాజ ప్రజలకు దక్కేల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అని కోరారు. బీ.సి. సబ్ ప్లాన్ అమలు పరచి (ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా), సబ్ ప్లాన్ చట్టబద్ధత కల్పించాలి. బి.సి. లకు కేంద్ర ప్రభుత్వం చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేసింది. అందులో కూడా బి.సి. మహిళలకు సబ్ కోటాకావాలని కేంద్ర ప్రభుత్వనాకి డిమాండ్ చేశారు. ఇటీవల మహాత్మ జ్యోతిబా పూలే సినిమా వస్తే సెన్సార్ పేరుతో అడ్డుకోవడం ఆక్షేపనియం, బహుజనులందరు కుటుంబ సమేతంగా మహాత్మ పూలే సినిమాను వీక్షించాలని పిలుపునిచ్చారు. చరిత్రలో 1888 మే 11వ తేదిన 5 లక్షల మంది ప్రజలు కరతలధ్వనుల మధ్య జ్యోతిబా పూలేకు "మహాత్మ" బిరుదు ఇచ్చారు, ఇప్పటికీ, ఎప్పటికీ జ్యోతిబా పూలే ఒక్కడే నిజమైన మహాత్ముడు. మహాత్మ జ్యోతిబా పూలే, మాతా సావిత్రి బాయి పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం "భారత రత్న" బిరుదును ప్రధానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక అయిన అన్నం వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ నన్ను బీసీ చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ గారికి మరియు రాష్ట్ర కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా బి.సి. చైతన్య వేదిక తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వంగ అరుణ్ కుమార్ గౌడ్ గారు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ చైతన్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లో ఉపాధ్యక్షులు గా పెండ్యాల నారాయణ, మదుగురి సూర్యనారాయణ, మట్టపర్తి సూర్యచంద్ర రావు, బొక్కా సత్యనారాయణ, రాష్ట్ర ప్రధనకార్యదర్శి గా లుక్కా వెంక్కటేశ్ , రాష్ట్ర కార్యదర్శిలు గా నందవరుపు శ్రీనివాసులు, పాల సత్యనారాయణ,పితాని శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గా బండి ఆదికృష్ణ , రాయుడు లక్ష్మణరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గా వడ్డి నాగమల్లేశ్వరి యాదవ్ , రాష్ట్ర మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలుగా దుర్గముపాటి పద్మజ , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గా మార్గని సుశీల ,రాష్ట్ర మహిళా కార్యదర్శి గా రాయుడు దుర్గ , రాష్ట్ర మహిళా కార్యనిర్వహక కార్యదర్శి గా డోలా రాజేశ్వరి దేవి,బీసీ చైత్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా మరిశెట్టి సూరిబాబు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ చైతన్య వేదిక జాతీయ ఉపాధ్యక్షులు కాగిత సూర్యనారాయణ, జాతీయ కార్యదర్శిలు గుబ్బల సత్యనారాయణ,కుక్కల యుగంధర్, శ్రీమతి లక్ష్మి శైలజ కోశాధికారి గుత్తుల వాసు మరియు బి.సి. చైతన్య వేదిక ముఖ్య నాయకులు మరియు తదీతరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట మునిసిపల్ కమిషనర్ ఎం. రామ్మోహన్ పదవీవిరమణ సందర్భంగా ఘన సన్మానం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్






**జగ్గయ్యపేట, జూన్ 1 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ గా రామ్మోహన్ ఎనలేని సేవలు అందించారని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ పి రామ్మోహన్ పదవీ విరమణ సందర్భంగా ఆయనకు ఆత్మీయ సత్కారాన్ని ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట మునిసిపాలిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ ఎం. రామ్మోహన్ పదవీవిరమణను పురస్కరించుకుని ఘన సన్మాన కార్యక్రమం బీ కన్వెన్షన్ హాలు లో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొని కమిషనర్ రామ్మోహన్ సేవలను ప్రశంసించారు. మున్సిపల్ కమిషనర్ గా జగ్గయ్యపేట అభివృద్ధిలో రామ్మోహన్ ఎనలేని సేవలను అందించారని వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని ప్రశంసించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గా రామ్మోహన్ తమకు మార్గదర్శకంగా వ్యవహరించారని తన 41యొక్క సంవత్సరాల అనుభవంతో జగ్గయ్యపేట మున్సిపాలిటీకి ఎనలేని సేవలను అందించారని అన్నారు. నూతనంగా రాజకీయాల్లోకి వచ్చిన తనలాంటి యువతకు వారి అనుభవం సూచనలు మార్గదర్శకంగా నిలిచాయని చైర్మన్ రాఘవేంద్ర అన్నారు. తనకు జరిగిన ఆత్మీయ సన్మానానికి కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న పి రామ్మోహన్ మాట్లాడుతూ41 సంవత్సరాల పాటు నిబద్ధతతో, ప్రజల సంక్షేమం పట్ల పట్టుదలతో పని చేశాననిజగ్గయ్యపేట మునిసిపాలిటీలో రెండుసార్లు కమిషనర్గా సేవలందించడం తన జీవితంలోని గర్వకారణమైన ఘట్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. "జగ్గయ్యపేట మునిసిపాలిటీలో రెండుసార్లు పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాననీ ఇక్కడి ప్రజలు ఎంతో మంచివారనీ ముఖ్యంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మరియు మునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర కౌన్సిల్ సభ్యులు నాకు అద్భుతమైన సహకారం అందించారు అన్నారు.వారు ఇద్దరూ మంచి మనసున్న నాయకులు. నా జీవితంలో ఇది ఒక మధురమైన అధ్యాయంగా మిగిలిపోతుంది." అని అన్నారు. కొన్ని కొన్ని సార్లు నా క్రింది అధికారులపై కొప్పడిన, అరిచిన అది కేవలం పురపాలక సంఘ సేవలు ప్రజలకు త్వరితగతిన అందించాలని సదుద్దేశంతోనే అని, ఎవరు మనసైన నొప్పించి ఉంటే ఈ సందర్భంగా మన్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి ,ఆర్.డి. రాజమండ్రి, ఎన్టీఆర్ జిల్లా లోని పలు మునిసిపాలిటీల కమిషనర్లు, మునిసిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఒప్పందదారులు, మీడియా ప్రతినిధులు, మరియు విభిన్న శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కమిషనర్ రామ్మోహన్ దంపతుల కు ఈ సందర్భంగా ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు.

## ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందించాలన్న దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)
- జగ్గయ్యపేటలోరేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య
- వృద్ధులు, వికలాంగులు (దివ్యాంగులు) కు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుంది



**జగ్గయ్యపేట జూన్ 1 మనం న్యూస్ :** బిరాష్ట్రంలో నూతన ప్రజా పంపిణీ సరుకుల వ్యవస్థలో భాగంగా రేషన్ డీలర్ల షాపుల ద్వారా రేషన్ సరుకులు అందజేసే విధానం సులభతరంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది అని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో కాకాని నగరలో గల రేషన్ షాపును స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ. రేషన్ సరుకులు పంపిణీలో రేషన్ షాపుల ద్వారా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆటోల ద్వారా రేషన్ పంపిణీలు పలువురికి ఆ బండ్లు ఎప్పుడు వస్తాయో తెలియక రేషన్ తీసుకోలేని పరిస్థితిలో తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. రేషన్ డీలర్ షాపుల ద్వారా అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు తమకు వీలు కుదిరినప్పుడు షాపు వద్దకెళ్లి రేషన్ సరుకులు తీసుకోవడం సులభమైన విధానమని అన్నారు. వృద్ధులకు, వికలాంగులు (దివ్యాంగులు)కు రేషన్ డీలర్లు వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు అందజేయడం జరుగుతుందని వివరించారు. ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తూ ప్రజాపాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. రేషన్ షాపు డీలర్లు ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. రేషన్ పంపిణీకి సంబంధించి తూకంలో తేడాలు లేకుండా ఖచ్చితమైన తూకంతో బియ్యం ఇవ్వాలన్నారు ఇక నుండి ప్రతి నెల 1 వతేదీ నుంచి 15 వరకు ప్రతి రోజు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో ఉదయము 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు ఎఫ్.పి. షాపులను తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఎఫ్.పి. షాప్ నెం. పని వేళలు ధరలు, సరుకు నిల్వను సూచించే బోర్డును తప్పని సరిగా డిస్ప్లే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, ధూళిపాళ్ల లక్ష్మణరావు, ఎమ్మార్వో మనోహర్, డిటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, కారం శ్రీను, గింజుపల్లి కృష్ణ, నెమ్మది సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులు ప్రారంభించిన కూటమి నాయకులు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 1 మనం న్యూస్ :** మండలంలోని శ్రీనివాసపురం గ్రామం నందు రేషన్ షాపులను ప్రారంభించిన కూటమి నాయకులు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు దాసరి శ్యాంసుందర్ మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ప్రజ ప్రభుత్వం ప్రజలు గత ప్రభుత్వంలో పనులు మానుకొని రేషన్ సరుకుల కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని ఇప్పుడా పరిస్థితి లేకుండా కూటమి ప్రభుత్వం ప్రజల పనివేళల్లో ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరు పనివేళల్లో పని చూసుకొని ఆ తర్వాత రేషన్ సరుకులు తీసుకునే విధంగా ప్రజల శ్రేయస్సు కొరకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జుజ్జువరపు తాతయ్య,సర్పంచ్ యడ్లపల్లి రాధిక,తాళ్లూరు వెంకటేష్, ఎర్రమల్ల పోసి,రాగని శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వాడపల్లి దేవస్థానం అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు

### అనంతరం ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే









**ఆత్రేయపురం జూన్ 1 మనం న్యూస్ :** మండలంలోని వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థాన అభివృద్ధి పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశంలో చేపట్టిన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే ట్రాఫిక్ సమస్య ఉన్నందువల్ల ఆయా ప్రాంతాల నుండి వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు ఎమ్మెల్యే సత్యానందరావు ఆదేశించారు. అనంతరం అన్న ప్రసాద కేంద్రం వద్ద భోజనం చేస్తున్న భక్తులను భోజన వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కోరడంతో పాటు దర్శన ఏర్పాట్ల గురించి కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనతరం ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే భక్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ఎవరైనా సమస్యలు చెప్తే వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే పంజా భాస్కరకృష్ణ రావు అనే భక్తుడు స్వామి వారికి 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు చేతుల మీదుగా ఆలయ అధికారులకు అందజేశారు.

# రెటినో బ్లాస్టోమా కంటి క్యాన్సర్ పై ఎల్ వీపీఈఐ అవగాహన

**గాంధీనగర్ జూన్ 1 మనం న్యూస్:** ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని విజయవాడ లోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్ వీపీఈఐ ) ఆధ్వర్యంలో స్థానిక బి ఆర్ టి ఎస్ రోడ్డులో రెటినోబ్లాస్టోమా పైన అవగాహన కల్పించే " వైటథాన్ " పరుగు (రన్) కార్యక్రమం నిర్వహించారు. రెటినోబ్లాస్టోమా " వైటథాన్ పరుగును ఆదివారం ఉదయం 6.00 గంటలకు సిద్దార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు పరుచూరి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ అవగాహన ర్యాలీలో భాగస్తుని కావటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు రెటినోబ్లాస్టోమా వ్యాధి పట్ల చక్కని అవగాహన పొందటమే కాక తోటి వారితో ఆవిషయం పంచుకుని రెటినోబ్లాస్టోమా వ్యాధిని ముందస్తుగా గుర్తించుటకు ప్రోత్సహించాలని అన్నారు. " వైటథాన్ " పరుగులో పాల్గొన్న ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, కోడె వెంకటాద్రి చౌదరీ క్యాంపస్, విజయవాడ హెడ్ డాక్టర్ అనసూయ గంగూలీ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యేకించి తల్లితండ్రులకు రెటినోబ్లాస్టోమా వ్యాధి



లక్షణాలు గురించి తెలియచేయాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. తల్లితండ్రులు తమ పిల్లల కంటి లోపల తెల్లని ప్రతిబింబం గుర్తించినట్లయితే వారు వెంటనే సరియైన నేత్ర వైద్యులను సంప్రదించాలి అన్నారు. రెటినోబ్లాస్టోమా అంటే ఒక కంటి క్యాన్సర్ వ్యాధి దీనిని ముందుగా గుర్తించటం మరియు చికిత్స అందించటం చాల ముఖ్యం. సరియైన సమయంలో స్పందిస్తే పిల్లల జీవితం, కన్నుమరియు దృషిని కాపాడవచ్చునని ఆమె ఈ" వైటథాన్ " ర్యాలీ (రన్) సందర్భంగా వివరించారు. రెటినోబ్లాస్టోమా " వైటథాన్ " ర్యాలీని కంటి క్యాన్సర్ తో బాధపడుతున్న పిల్లల జీవితాలను మెరుగుపరిచే దిశగా, వ్యాధిని ముందస్తుగా గుర్తించుటకు సరియైన అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# బి.సి. చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నం వెంకటేశ్వరరావు నియామకం



**గాంధీనగర్ జూన్ 1 మనం న్యూస్:** బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నం వెంకటేశ్వరరావుని నియమించినట్లు బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బి.సీ. లను చైతన్య పరచి బలమైన బి.సి. ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. మన ఉద్యమాల ద్వారనే హక్కులు, ఆత్మ గౌరవం స్వయం పాలన సాధ్యమౌతుందని బి.సీ.లు సామాజికంగా విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో అభివృద్ధి చెందాలని అందుకోసం ఐఖ్యత ఉద్యమాల ద్వారనే సాధ్యమని ఆయన తెలిపారు. ఇటీవల ఎప్రియల్ 30వ తేదీన కేంద్ర ప్రభుత్వం జనగణనలో బి.సి. కుల గణన చేస్తామని ప్రకటించడాన్ని బి.సి. చైతన్య వేదిక స్వాగతిస్తుందని, అలాగే కులగణకు సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఇ.డబ్ల్యూ. ఎస్. రిజర్వేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

2025లో దేశ, రాష్ట్ర జనగణనలో బి.సి/ఓ.బి.సిల కులాలు నమోదు చేసి ఆ సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని, మండల్ కమీషన్ సిఫారసులు కేంద్ర స్థాయిలో పూర్తిగా అన్నీ అమలు దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.ఆంధ్రప్రదేశ్ లో మురళీధర రావు కమీషన్ సిఫారసుల మేరకు విద్యా, ఉద్యోగ రంగాలలో 52% వాటాకోసం మనం కృషి చేయాలన్నారు. ఇందుకోసం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో 69% పైగా రిజర్వేషన్లు వున్నాయని గుర్తించి, ఆ తరహాలోనే మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. బి.సి/ఓ.బి.సి లకు రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులు సృష్టిస్తున్న క్రీమీలేయర్ విధానాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం స్పష్టమైన తన విధానాన్ని ప్రకటించాలన్నారు. ఓపెన్ కేటగిరీలో ఎంపికైన బి.సి / ఓ.బి.సి విద్యార్థులు, ఉద్యోగులను బి.సి / ఓ. బి.సి రిజర్వేషన్ కేటగిరిలో లెక్కించకుండా వారికి కేటాయించిన వాటా శాతాన్ని పూర్తిగా భర్తీ చేయాలన్నారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల విభాగంలోని ఆర్టికల్ 16 ప్రకారం బి.సి/ఓ.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలన్నారు.

బి.సి/ఓ.బి.సి సామాజిక వర్గాలపై కుల వేధింపులు, దాడులు, అత్యాచారాలు అరికట్టేందుకు బి.సి (అత్యాచారాల నిరోధ) చట్టంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపకల్పన చేసి పటిష్టంగా అమలు చేయాలన్నారు.జి.డి.పి,జి.యస్.డి.పి లకు 50% పైగా ఆదాయ నిధులను సమకూరుస్తున్న బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వార్షిక బడ్జెట్లలో 50% నిధుల వాటా కేటాయించాలన్నారు. వృత్తి కులాలకు ప్రత్యేక ఆర్థిక కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు.బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం, భీమా సౌకర్యాలు కల్పించి,సమస్త ఆర్థికవనరుల్లో 50% వాటా మరియు ప్రత్యేకించి వృత్తి ఆర్థిక రంగాలలో నూటికి 100% ప్రాతినిధ్య వాటా అమలు చేయాలని,బి.సి/ఓ.బి.సి సమాజ ప్రజలకు దక్కేల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అని కోరారు.

బీ.సి. సబ్ ప్లాన్ అమలు పరచి (ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా), సబ్ ప్లాన్ చట్టబద్ధత కల్పించాలన్నారు. బి.సి. లకు కేంద్ర ప్రభుత్వం చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేసిందన్నారు. అందులో కూడా బి.సి. మహిళలకు సబ్ కోటాకావాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఇటీవల మహాత్మ జ్యోతిబా పూలే సినిమా వస్తే సెన్సార్ పేరుతో అడ్డుకోవడం ఆక్షేపనియం, బహుజనులందరు కుటుంబ సమేతంగా మహాత్మ పూలే సినిమాను వీక్షించాలని పిలుపునిచ్చారు. చరిత్రలో 1888 మే 11వ తేదిన 5 లక్షల మంది ప్రజలు కరతలధ్వనుల మధ్య జ్యోతిబా పూలేకు "మహాత్మ" బిరుదు ఇచ్చారు, ఇప్పటికీ, ఎప్పటికీ జ్యోతిబా పూలే ఒక్కడే నిజమైన మహాత్ముడు. మహాత్మ జ్యోతిబా పూలే, మాతా సావిత్రి బాయి పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం "భారత రత్న" బిరుదును ప్రధానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక అయిన అన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనన్ను బీసీ చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ కి, రాష్ట్ర కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా బి.సి. చైతన్య వేదిక తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వంగ అరుణ్ కుమార్ గౌడ్ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.బీసీ చైతన్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లో ఉపాధ్యక్షులు గా పెండ్యాల నారాయణ, మదుగురి సూర్యనారాయణ, మట్టపర్తి సూర్యచంద్ర రావు, బొక్కా సత్యనారాయణ, రాష్ట్ర ప్రధనకార్యదర్శి గా లుక్కా వెంకటేశ్ , రాష్ట్ర కార్యదర్శిలు గా నందవరుపు శ్రీనివాసులు, పాల సత్యనారాయణ,పితాని శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గా బండి ఆదికృష్ణ , రాయుడు లక్ష్మణరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గా వడ్డి నాగమల్లేశ్వరి యాదవ్ , రాష్ట్ర మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలుగా దుర్గముపాటి పద్మజ , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గా మార్గని సుశీల ,రాష్ట్ర మహిళా కార్యదర్శి గా రాయుడు దుర్గ , రాష్ట్ర మహిళా కార్యనిర్వహక కార్యదర్శి గా డోలా రాజేశ్వరి దేవి,బీసీ చైత్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా మరిశెట్టి సూరిబాబు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ చైతన్య వేదిక జాతీయ ఉపాధ్యక్షులు కాగిత సూర్యనారాయణ, జాతీయ కార్యదర్శిలు గుబ్బల సత్యనారాయణ,కుక్కల యుగంధర్, లక్ష్మి శైలజ కోశాధికారి గుత్తుల వాసు, బి.సి. చైతన్య వేదిక నాయకులు, పాల్గొన్నారు.

# మండలంలో త్రాగునీటి సమస్యలేకుండా వాటర్ ట్యాంక్ ల నిర్మాణం

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## సుమారు 3.53 కోట్ల నిధులతో పది వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, జూ న్ 1 మనం న్యూస్ :** :మండలంలో త్రాగునీటికి ఇబ్బందిలేకుండా ఉండేందుకు వాటర్ ట్యాంక్ ల నిర్మాణం చేపడుతున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. దీనిలో భాగంగానే సుమారు 3.53 కోట్ల నిధులతో మంజూరైన పది వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే చేతులమీదుగా శంఖుస్థాపనలు చేశారు. మండలంలోని జీలుగుమిల్లి, సిర్రివారిగూడెం,మధ్య బర్రింకలపాడు, మడకంవారి గూడెం, పి.రాజవరం, పి.అంకంపాలెం, రౌతుగూడెం, ములగలంపల్లి, అంకన్నగూడెం, గోపాలపురం గ్రామాలలో గ్రామీణ నీటిసరఫర శాఖ నుండి మంజూరైన వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పెరిగిన జనాభా దృష్ట్యా త్రాగునీటి అవసరాలకు ఇబ్బందిలేకుండా వాటర్ ట్యాంక్ ల నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అదేవిధంగా సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్లు సమన్వయంతో వాటర్ ట్యాంక్ ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన, టిడిపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము,సుంకవల్లి సాయి,ఎం.పి.డి.ఓ నిఖిల్,ఆర్.డబ్ల్యు.ఎస్ ఏ.ఈ వినయ్, జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ,కూటమి నాయకులు సరిపల్లి సత్యనారాయణరాజు,చిర్రి వెంకటేశ్వరరావు, గుడెల్లి లక్ష్మీనారాయణ, మొడియం వెంకటకృష్ణ,బొలగాని అఖిల్,చిర్రి నాగరాజు,కొట్టే శాంత కుమార్,ఉండవల్లి కిరణ్,ముప్పిడి సురేష్ రెడ్డి,తమ్మన సాంబ,గారపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డిపోల ప్రారంభోత్సవానికి టిడిపి నాయకులకు అందని ఆహ్వానం

**యు.కొత్తపల్లి జూన్ 1 మనం న్యూస్ :** మండలంలో రేషన్ డిపోల ప్రారంభోత్సవానికి టిడిపి నాయకులకు ఆహ్వానం అందలేదని టిడిపి సీనియర్ నాయకుడు గుండా అప్పారావు తెలిపారు ఆదివారం రేషన్ డిపోల పున ప్రారంభోత్సవానికి కూటమి నాయకులకు తెలపవలసి ఉన్న రేషన్ డిపో డీలర్లు మాత్రం



టిడిపి నాయకులను విస్మరించారని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన టిడిపి నాయకులకు ప్రాధాన్యత దక్కడం లేదని వాకతిప్ప, కుతుకుడి మిల్లి గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు పిఠాపురం నియోజకవర్గం లో టిడిపి నాయకులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్భాటంగా రేషన్ డిపోల ప్రారంభోత్సవం జరగాలని టిడిపి అధిష్టానం ఆదేశించిందని రాష్ట్రవ్యాప్తంగా కూటమి నాయకులు రేషన్ డిపోలను ప్రారంభోత్సవం చేస్తుంటే పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం జనసేన నాయకులుకు మాత్రమే ప్రారంభోత్సవం చేయడంతో నియోజకవర్గంలో టిడిపి నాయకులను పట్టించు కోవటం లేదని ఈ సంఘటనతో అర్థమవుతుందని తెలిపారు ఇప్పటికైనా జనసేన నాయకులు, అధికారులు తీరును పిఠాపురం నియోజకవర్గంలో మార్చుకోవాలని కోరారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో వరల్డ్ మిల్క్ డే వేడుకలు





**హనుమాన్ జంక్షన్ : జూన్ 1 మనం న్యూస్ :** కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ లో వరల్డ్ మిల్క్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రపంచ పాల దినోత్సవంను పురస్కరించుకొని సుమారు 100 మంది దివ్యాంగులకు పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో పాలు ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. విజయా డెయిరీ రాష్ట్రంలోనే కాక దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలశీతల కేంద్రం మేనేజర్ మాగంటి హరిబాబు, ఆశాజ్యోతి డైరెక్టర్ మారీదు మాధవీలత, వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి, విజయా డెయిరీ సూపర్వైజర్ లు బావిశెట్టి వేంకటేశ్వరరావు , చందు నెక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆదేశించారు.. కలెక్టర్ అందించారు..

## చిన్నారుల చిరు కోరిక తీర్చిన ముఖ్యమంత్రి

కాట్రేనికోన జూన్ 1 మనం ప్రతినిధి : శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామ పర్యటనలో భాగంగా ప్రజావేదిక వద్ద అదే గ్రామానికి చెందిన కొంతమంది చిన్నారులు ముఖ్యమంత్రి ని కలిసి క్రికెట్ ఆడుకోవడానికి క్రికెట్ కిట్ ఇప్పించ వలసిందిగా కోరారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు చిన్నారులను ఆప్యాయం గా పలుకరించి ..వెంటనే జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను చిన్నారులకు క్రికెట్ కిట్ అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చెయ్యేరు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్ ద్వారా చిన్నారులకు క్రికెట్ కిట్ ను అందజేశారు.కిట్ అందుకున్న చిన్నారులు సంతోషం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు పాలను పానీయంగా వినియోగిస్తున్నారు




**గాంధీనగర్ జూన్ 1 మనం న్యూస్:** ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా, గోద్రేజ్ జెర్సీ భారతీయ వినియోగదారుల ప్రాధాన్యతలను "బాటమ్స్ అప్%ా% ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్!" అనే నివేదిక విడుదల చేసింది. ప్రతి ముగ్గురు భారతీయులలో ఒకరు పాలను పానీయంగా వినియోగిస్తుండగా, హైదరాబాద్‌కు చెందిన వినియోగదారుల్లో 28 శాతం మంది పాలను పానీయంగా ఇష్టపడుతున్నారని అధ్యయనం వెల్లడిస్తుంది. దీనితో పాటుగా, 53 శాతం మంది వినియోగదారులు ఇంట్లో ఫ్లేవర్డ్ పాలు తాగడానికి లేదా తాము తాగే పాలకు అదనపు రుచిని జోడించడానికి ఇష్టపడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పోషకమైన రిఫ్రెష్‌మెంట్ డ్రింక్ ఇవ్వడానికి అనుకూలమైన, ఆనందించే మార్గంగా ఫ్లేవర్డ్ పాలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఈ అధ్యయనం పై గోద్రేజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరి మాట్లాడుతూ, వినియోగదారుల ప్రాధాన్యతలకు తగినట్లుగా ఉత్పత్తులను అందజేయడానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు.

# రేషన్ షాపులు ఘనంగా పునః ప్రారంభం








**మైలవరం జూన్ 1 మనం న్యూస్:** స్థానిక మండలంలో చంద్రగూడెం గ్రామంలో పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు రేషన్ షాపుల పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ మరియు మండల జనసేనపార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివరాం ప్రసాద్, కూసుమంచి కిరణ్, మర్రి కొండ, శీలం వరబాబు, పెద్దరపు శ్రీ సాయి కృష్ణ, మల్లరపు దుర్గాప్రసాద్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టిడిపి శ్రేణులు







**మైలవరం జూన్ 1 మనం న్యూస్:** స్థానిక మండలం, మైలవరం గ్రామంలో పేద ప్రజలకు సరఫరా చేసే నిత్యవసర సరుకులను ఒకటో తారీకు నుండి 15 తారీకు వరకు రేషన్ షాపుల వద్ద ఇవ్వాలని తీర్మానం చేయడంతో స్థానిక రేషన్ షాపుల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను చిన్ననాటి నుంచి అలవాటు చేసుకోవాలి

**కొయ్యలగూడెం జూన్ 1 మనం ప్రతినిధి :** గ్రంథాలయాలను చిన్ననాటి నుంచే అలవర్చు కోవాలని గ్రంథ పాలకురాలు యు.రాముడు పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో రాముడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం 29వ రోజుకు చేరుకోవడంతో, విద్యార్థిని



విద్యార్థులతో ముందుగా గ్రంథాలయంలో ఉన్న చరిత్రకారుల పుస్తకాలను చదివించడం జరిగింది.అనంతరం డ్రాయింగ్ నేర్పించి విద్యార్థులకు డ్రాయింగ్ ఎలా వేయాలి అనే విధానాన్ని తెలిపారు.రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన సిరాజ్ చదరంగం ఆటను నేర్పించారు. చదరంగం ఆడటం వలన మనిషి యొక్క మేధో శక్తిని పెంపొందించుకోవచ్చని సిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సత్యనారాయణ, చదువు వరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 1 మనం న్యూస్ :** జంగారెడ్డిగూడెం పట్టణంలో పలుచోట్ల రేషన్ దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగ రోషన్ పట్టణంతోపాటు మండలంలోని తదితర గ్రామాల్లో రేషన్ షాపులను ఆదివారం ఆయన ప్రారంభించారు రేషన్ తీసుకోవడానికి గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారనీ ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు ఇచ్చేవారనీ పేర్కొన్నారు ఎప్పుడు రేషన్ వాహనం వస్తుందా తెలియక ప్రజలు పనులు మానుకుని ఇంటి దగ్గర ఎదురుచూడాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం దుకాణాల వద్దే నాణ్యమైన సరుకులను ప్రజలకు అందచేయాలని ఆలోచనతో ఇలాంటి నిర్ణయం తీసుకుందని దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందని పనివేళ తర్వాతే వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవచ్చని ఇలాంటి కార్యక్రమానికి ప్రజలు కూడా ఎంతో హర్షిస్తున్నారని ఆయన అన్నారు.

# సైబర్ నేరగాళ్లు పట్ల వ్యాపారస్తులు అప్రమత్తం గా ఉండాలి

**కాట్రేనికోన జూన్ 1 మనం ప్రతినిధి :** వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తులకు గుర్తు తెలియని వారు ఫొన్ చేసి మేము సేల్ టాక్స్ అదికారులమని , రెవెన్యూ అధికారులు మని, పోలీసు అంటు ఫొన్ చేసి అర్జంటు గా డబ్బులు అవసరం ఫోన్ పే చేయండి క్యాష్ పంపిస్తాం అని కాల్స్ చేస్తున్నారని, కాబట్టి మండల ప్రజలు, వ్యాపారస్థులు అవగాహనతో ఉండాలని కాట్రేనికోన ఎస్ ఐ అవినాష్ తెలియజేసారు.

# 10 వేలకు పైగా బ్రాండ్లతో మింత్రా

## ఈవోఆర్ఎస్ 22వ ఎడిషన్

**గుంటూరు జూన్ 1 మనం న్యూస్:** ప్రముఖ ఫ్యాషన్, సౌందర్యం, జీవనశైలి ఉత్పత్తులకు గమ్యస్థానాలలో ఒకటైన మింత్రా, జూన్ 12 వరకు తన ఫ్లాగ్‌షిప్ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ (ఈవోఆర్ఎస్) 22వ ఎడిషన్‌ను కొనసాగిస్తోంది. ఫ్యాషన్ ప్రియులు అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న ఈ షాపింగ్ ఈవెంట్ దేశవ్యాప్తంగా ఫ్యాషన్, సౌందర్య ప్రియులను ఆకట్టుకుంటోంది. మెట్రో, భారీ నగరాల నుంచి (టైర్ 1, టైర్ 2), అభివృద్ధి చెందుతున్న నగరాలకు చెందిన కొనుగోలుదారులు అంతర్జాతీయ, దేశీయ, స్వదేశీ బ్రాండ్‌లతో సహా 10 వేల కన్నా ఎక్కువ బ్రాండ్‌ల నుంచి నాలుగు మిలియన్లకు పైగా స్టైళ్లలో విస్తృత ఎంపికను అన్వేషించు కునేందుకు మింత్రా అవకాశం కల్పిస్తోంది. ప్రతి ఒక్కరి అభిరుచి, ట్రెండ్‌కు అనుగుణంగా ఈ సీజన్‌లో వారికి




కావలసిన అత్యంత స్టైలిష్ ఎంపికలతో, వారి వార్డ్‌రోబ్‌లు, బ్యూటీ షెల్ఫ్‌లను భర్తీ చేసుకోవాలని కోరుకుంటున్న వారికి వారికి ఇది చివరి గమ్యస్థానంగా నిలుస్తోంది.

# ఎన్ఈపీ 2020 లక్ష్యాలను సాధించేలా యూనివర్సిటీలకు ఎన్ఐఏటీ చేయూత




**గాంధీనగర్ జూన్ 1 మనం న్యూస్:** నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020 మార్గదర్శకత్వంలో భారతదేశ విద్యా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ మార్పులో యూజీసీ, ఏఐసీటీఈ సంస్థలు విద్యను నైపుణ్యానికి పెద్దపీట వేసేలా మార్చేందుకు ఎంతగానో కృషి చేస్తూ అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఈ ఆశయాన్ని వేగంగా ముందుకు తీసుకు వెళ్లడానికి నెక్ట్‌వేవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీస్ (ఎన్ఐఏటీ) ప్రారంభించిన యూనివర్సిటీ భాగస్వామ్య మోడల్ ను భారతదేశంలోని పలు యూజీసీ అప్రూవ్డ్ యూనివర్సిటీలు అమలు పరుస్తున్నాయి. నైపుణ్య ఆధారిత విద్యకు దేశవ్యాప్తంగా అనుకరించదగినదిగా ఈ మోడల్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. విద్యార్థులకు చక్కటి కెరియర్ ఫలితాలు తీసుకువచ్చేలా యూనివర్సిటీలను బలపరచడమే ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యమని నెక్ట్‌వేవ్, ఎన్ఐఏటీ కో ఫౌండర్ మరియు సీఈవో రాహుల్ అత్తులూరి అన్నారు. 'ఒక వైపు యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్‌ను తమదైన విధంగా కొనసాగిస్తుంది. మరో వైపు విద్యార్థులు ఇండస్ట్రీకి సిద్ధమవ్వడానికి అవసరమైన ప్రతిదీ హ్యాండ్స్-ఆన్ స్కిల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ప్రాక్టీషనర్ల నుంచి సెషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్మెంట్స్ ఇలా కావలసిన అన్నింటిలో ఎన్ఐఏటీ తోడ్పాటునందిస్తుంది' అని ఆయన తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో యోగాంధ్ర




**విజయవాడ జూన్ 1 మనం ప్రతినిధి :** ఆదివారం విజయవాడ గురునానక్ నగర్ లోని సత్యం యోగాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులకు యోగాలయ గురువు శ్రీ ధారణ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూ యోగా యొక్క విశిష్టతను తెలియజేయుచు నిత్యము యోగ సాధన చేయుట ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడమే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంపొందించుకుని ఆరోగ్యంగానూ ఆనందంగానూ మానవుల జీవన విధానంలో విశిష్టమైన మార్పును తీసుకురాగలదని శారీరకముగాను మానసికముగాను యోగా మానవులకు ఎంతగానో ఉప యుక్తముగా ఉంటుందని తెలియజేశారు. యోగా అనేది మన భారతీయ ప్రాచీన ఋషులు ప్రపంచానికి అందించిన వరము అని పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులచే యోగాసనములు సాధన చేయించినారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎ శ్యామ్ మనోహర్, కృష్ణాజిల్లా సహకార అధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి విజయవాడ విభాగ సహకార అధికారి పి కిరణ్ కుమార్ కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్ రంగబాబు తో పాటుగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల యూనియన్ నాయకులు ఎ ఆంజనేయ ప్రసాద్ (రాజా)సహకార శాఖ ఉద్యోగుల యూనియన్ నాయకులు జి బుచ్చయ్య చౌదరి,జి శ్రీనివాసరావు, దాదాపుగా వందమంది కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగులు పాల్గొని యోగ సాధన చేసినారు.

# రేషన్ దుకాణాలు వద్ద సాంకేతికసమస్యల పరిష్కారం కు చర్యలు

## జే సి టి నిషాంతి



**అమలాపురం, జూన్ 1 మనం ప్రతినిధి :** రేషన్ దుకాణాల వద్ద సాంకేతిక సమస్యల వల్ల రేషన్ పంపిణీకి అంతరాయం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటోందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిషాంతి తెలిపారు. బయోమెట్రిక్ వ్యవస్థలో తలెత్తిన తాత్కాలిక సాంకేతిక సమస్యల కారణంగా రేషన్ అందని లబ్ధిదారుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. సాంకేతిక లోపాలు తలెత్తిన రేషన్ షాపుల వద్ద డీలర్లు లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, రేషన్ పంపిణీ చేయాలన్న స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. సాంకేతిక సమస్యలు పరిష్కారం అయిన తర్వాత, అదే రిజిస్టర్ ఆధారంగా లబ్ధిదారుల బయోమెట్రిక్ వివరాలు సేకరించబడతాయని ఆమె తెలిపారు. ప్రతి నెల 1 తేదీ నుంచి 15 తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని.. లబ్ధిదారులు తీరిక సమయాలలో వెళ్లి రేషన్ పొందవచ్చని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

# సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహిస్తాం

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, జూన్ 1, మనం బ్యూరో :** నేడు (సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**కాట్రేనికోన జూన్ 1 మనం ప్రతినిధి:** మండల పరిధిలో ని బలుసుతిప్ప గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరుపుకోవడం జరిగింది అలాగే మాస్టర్ వీరమల్ల నాగేశ్వరరావు చిరు సన్మాన కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లాడి ఏడుకొండలు సర్పంచ్ సంఘాని సూర్యనారాయణ మాజీ సర్పంచ్ తిరుమాని వీరబాబు, మాజీ ఎంపీటీసీ బొంబాయి వీరబాబు, బర్రె రాంబాబు ఓలేటి రామాంజనేయులు దామ సత్యానందం కాకర రమేష్ తిరుమణి గోవిందు పొన్నాడ సతీష్ కోరుమిల్లి ప్రసాద్ ఓలేటి శ్రీను తదితర విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పెరికీడు శ్రీ పంచాయతన క్షేత్రం లో లక్ష పుష్పార్చన



**హనుమాన్ జంక్షన్ : జూన్ 1 మనం న్యూస్** బాపులపాడు మండలం పెరికేడు పంచాయతన క్షేత్రంలో..పంచాయతన దేవతలు ప్రతిష్ట అయిన రోజు సందర్భంగా.స్వామి వారికి ప్రత్యేక పూజగా వివిధ పుష్పాలతో లక్ష పుష్పాఅర్చన నిర్వహించారు. ముక్తి కాంతా అమ్మ వారికి సహస్ర నామార్చన కుంకుమ అర్చన సత్య దేవులకు,గణపతి, భద్రకాళి వీరభద్రస్వామి లకు మరియూ కాల భైరవునికి అర్చనలు వైభవంగా జరిగాయి.. అర్చకులు సీతారామయ్య, శ్యామ్, మహేష్ లతో పాటు 9 మంది వేద పండితులు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించార. ఆలయ కమిటి సభ్యులు నండూరి సత్య వేంకటేశ్వర శర్మ,నక్కా బాబు, పుట్టి వీర్రాజు, పుట్టి కోటేశ్వరరావు, నాగరాజు,%వీ%.వేణు తదితరులు కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షించారు.

# వడాలి లో రేషన్ షాపును ప్రారంభించిన విరమల్లు



**ముదినేపల్లి, జూన్ 1,మనం న్యూస్ :** వినియోగదారుల సౌకర్యార్థం చౌక ధరల దుకాణన్ని కైకలూరు టీడీపీ కన్వీనర్ విరమల్లు నరసింహారావు ఆదివారం వాడాలి లో ప్రారభించారు ఈ సందర్బంగా విరమల్లు మాట్లాడుతూ ప్రజల కు ఉండేందుకు సీఎం చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకున్నారని, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా రేషన్ షాపు లు నిర్వహించాలని విరమల్లు అన్నారు ప్రతి నెల 15వ తారీకు వరకు రేషన్ షాపు ల ద్వారా నిత్యావసర వస్తువులు అందిచడం జరుగుతుందిని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విరమల్లు తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పునరంకితమవుతా...

- ప్రమాణ స్వీకారానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన సోదరులందరికీ ధన్యవాదాలు...
- మీ ఆకాంక్షలను దశలవారీగా నెరవేచ్చేందుకు
- చిత్తశుద్ధితో కృషి చేస్తా...



- ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్

**విజయవాడ జూన్ 1 మనం బ్యూరో :** గత మూడు దశాబ్దాలుగా ఏపీ ఎన్జీవోలో ఎన్నో పదవులను చేపట్టి ఉద్యోగుల నమ్మకాన్ని పొందిన తనను ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పునరంకితమవుతానని ఏపీ ఎన్జీజిఒ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం జరిగిన తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన వారందరి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా తన పనితీరు ఉంటుందన్నారు. ఊహించని స్థాయిలో రాష్ట్రం నలుమూలల నుంచి తరలి వచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జిల్లాస్థాయి కార్యవర్గాలు, జేఏసీ లోని వివిధ విభాగాలకు చెందిన నాయక శ్రేణుల నుంచి తరలి వచ్చిన జన సందోహాన్ని చూసిన తర్వాత నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. "వ్యవసాయం చేస్తేనే ఫల సాయం.. పోరాడితేనే సమస్యల పరిష్కారం" అనే సిద్ధాంతాన్ని నమ్మిన తాను ఉద్యోగుల గొంతుక ప్రభుత్వానికి వినిపిస్తానన్నారు. నాపై మీరు పెట్టుకున్న నమ్మకాన్ని, మీరు నా నుంచి కోరుకుంటున్న ఆకాంక్షలను దశల వారీగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. ఏపీ ఎన్జీజీవో సంఘంపై అభిమానంతో తనను అభినందించేందుకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రజా సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు తన నాయకత్వంపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా నిస్వార్ధంగా తన సేవలు ప్రతి ఒక్కరికి అందిస్తానని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# రేషన్ షాపులను పున: ప్రారంభించిన కూటమి నాయకులు



**హనుమాన్ జంక్షన్: జూన్ 1 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని రేషన్ దుకాణాలను ఆదివారం ఉదయం జనసెన పార్టీ, తెలుగు దేశం పార్టీ నాయకులు పున: ప్రారంభించారు. గన్నవరం నియోజకవర్గ జనాసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలకు ఇకనుంచి రేషన్ దుకాణాలలోని నిత్యావసర సరకుల పంపిణీ జరుగుతుందని, గత జగన్ ప్రభుత్వంలో వ్యాన్ ద్వారా ఇంటివద్దకే సరుకుల పంపిణీ కార్యక్రమం సరిగ్గా జరగకపోగా రేషను బియ్యం అక్రమ తరలింపునకు ఆస్కారం ఏర్పడిందని, దీన్ని అరికట్టేందుకే చౌకధరల దుకాణాలు ద్వారా సరుకుల పంపిణీ పునః ప్రారంభించినట్లు తెలివారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు వీరమాచినేని సత్యప్రసాద్ ,దయాల రాజేశ్వరరావు ,అట్లూరి శ్రీనివాసరావు ,నూలు నరసింహారావు,చిన్నాల చిన్నా,వడ్డి నాగేశ్వరరావు , పరుచూరి సుజిని , తాడిశెట్టి శ్రీను, కర్రా ప్రసాద్ పౌల్ , కడవకొల్లు నాగరాజు, రాజేష్ ,రేషన్ డీలర్లు పరుచూరి ఝాన్సీ లక్ష్మీ, రెడ్డి రఘు బాబు , దరావతు హరికృష్ణ పోలిమెట్ల శోభాలీల , గ్రామ రెవిన్యూ అధికారులు కూరెళ్ళ గాబ్రియేల్ ,గణేష్ పాల్గొన్నారు. రేషన్ షాపు పునప్రారంభం దృష్ట్యా కొత్తపల్లి లోని లలిత నిర్వహిస్తున్న రేషన్ షాపు ను ప్రత్యేకంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ షాప్ ను జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ప్రారంభించారు. బాపులపాడు లోని మూడు రేషన్ షాపులను వీరమాచినేని సత్యప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

# ఆటపాకలో టీడీపీ కో - కన్వీనర్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలు



**కైకలూరు, జూన్ 1, మనం న్యూస్ :** ఆటపాక లో జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేషన్ కో- కన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,కైకలూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,ముంగర సీత,గడిదేశి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**కైకలూరు, జూన్ 1, మనం న్యూస్ :** స్థానిక కైకలూరు పట్టణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం వారి సంఘ విద్యార్థి దినోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠలావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంఘంలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ఉపకరణాలను మరియు పుస్తకాలను ఇకనుంచి మేము ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. తదనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతులను, పుస్తకాలను పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షులు తుపాకుల సోమాచారి అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పూల రాజి, వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, ఏఎంసి మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కే.కే.బాబు, బీసీ సంఘ కార్యదర్శి గంగునేని వరప్రసాద్, అన్నం రాంబాబు, డి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పిఎన్ఆర్ సంస్థల అధినేత రత్నకుమార్ సంస్మరణ కార్యక్రమం లో పాల్గొన్న సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 1 మనం న్యూస్ :** జగ్గయ్యపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పిఎన్ఆర్ సంస్థల అధినేత పర్వతనేని రత్నకుమార్ దశదిన కార్యక్రమాలలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఆదివారంపట్టణంలోని చిల్లకల్లు రోడ్డు శుభమస్తు కళ్యాణ మండపంలో జరిగిన పర్వతనేని రత్నకుమార్ సంస్మరణ కార్యక్రమంలో సామినేని ఉదయభాను పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కోలపల్లి వెంకటేశ్వరరావు (బుల్లి బాబు) తదితర నేతలు ప్రముఖులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన ఆచంట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లు ఏమయ్యాయి. తల్లికి వందనం లేదు నాన్నకు మాత్రం ఇంధనం ఫుల్ గా దొరుకుతుంది.



పోడూరు జూన్ 1 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి వచ్చే జూన్ 4వ తారీఖునాటికి సంవత్సరం కాలం పూర్తి కావస్తుండడంతో గడిసిన ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని కాబట్టి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజుని వెన్నుపోటు దినం గా ప్రకటిస్తూ నిరసనలు తెలియచేయాలనే కార్యక్రమాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు,కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వైయస్సార్సీపి నాయకులు తెలియజేశారు,దానిలో భాగంగా వై యస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపునందుకుని రాష్ట్ర మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రి, చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాలు ప్రకారం ఆచంట నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు,తూర్పు పాలెం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం పెద్ద ఎత్తున సమకూడి వెన్నుపోటు దినం పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ,పేరుతో ఎన్నికలకు ముందు బాండ్లను ఇంటి ఇంటికి పంచి సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి అందులో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అరకొర కొంతమందికి మాత్రమే గ్యాస్ సిలిండర్లు డబ్బులను జమ చేసి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేతులు దులుపుకుందని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లు ఏమయ్యాయి అని హెద్దేవా చేశారు.అంతేకాకుండా 2014,19 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఈ రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు ఏ విధంగా పంపిణీ చేశారో అందరికీ తెలుసని అయితే 2019లో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అద్భుతమైన రీతిలో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి తెల్లవారుజామునే ఐదు గంటలకు పింఛన్ ఇంటివద్దే పంపిణీ చేసిన ఘనత నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని,కాగా ఉదయాన్నే పెన్షన్ల పంపిణీ విధానాన్ని నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినట్టు కూటమి నాయకులు పెన్షన్లు పంపిణీ విధానంలో వారు దిగుతున్న ఫోటోలను చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు.అంతేకాకుండా ప్రజలు రేషన్ షాపులకు వెళ్లి ఎండనక వాననక క్యూ లైన్ లలో నుంచుని రేషన్ తెచ్చుకుంటున్న విధానాన్ని చూసి చలించిపోయిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్నమైన ఆలోచన విధానంతో ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రజలు మన్ననలు పొందిన ప్రజా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.అలాంటి అద్భుతమైన పథకాన్ని రద్దుచేసి మళ్లీ పాత రేషన్ షాపులను ఏదో గొప్ప ఘనత సాధించినట్లుగా ప్రారంభిస్తున్నారంటే ఎంత దుర్మార్గమైన పరిపాలన ఈ రాష్ట్రంలో కొనసాగుతుందో ప్రజలు గమనించాలని అన్నారు.తల్లికి వందనం పథకం తాలూకా డబ్బులు లేవు గాని నాన్నకు ఇందనం మాత్రం రాత్రి పగలు తేడా లేకుండా ఫుల్లుగా దొరుకుతుందని అన్నారు. ఈనెల 4వ తారీఖున జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమంలో రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, వైఎస్ఆర్సిపి నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. పోడూరు మండల జడ్పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపన బోయిన బాబురావు,వైయస్సార్సీపీ నాయకులు కర్రీ వేణుబాబు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పోతుమూడి రామచంద్రారావు, వైఎస్ఆర్సిపి నాయకులు కోట వెంకటేశ్వరరావు,గూడూరు దేవేంద్రుడు, చిన్నం బాబిరెడ్డి, సర్పంచులు బోడపాటి బుల్లయ్య, పిల్లి రుద్ర ప్రసాద్, సాక సుబ్రహ్మణ్యం, సర్పంచ్ జక్కంశెట్టి చంటి,నంబూరి రాజా, భూపతి రాజు శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా రోడ్డుపైకి ర్యాంపు నిర్మాణం

## గతంలో తొలగించిన నిర్మాణాన్ని పునర్నిర్మించిన అక్రమార్కులు అక్రర్కులకు కొమ్ముకాస్తున్న స్థానిక అధికారులు




**రాజమహేంద్రవరం, జూన్ 1, మనం న్యూస్ :** నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తామని అధికారులు చెప్పే మాట....కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. ప్రమాదకరంగా నిర్మాణాలు జరుగుతున్నా.. బాధ్యతగా వ్యవహరించడం లేదు. సిటీ పరిధిలో హోటల్ షెల్డన్ ఎదురుగా జి ప్లస్ ఫోర్ బహుళ అంతస్థుల నిర్మాణం చేశారు. సెట్ బ్యాక్స్, ప్రధాన రహదారి 60 అడుగుల రోడ్డుకు సుమారు 5 అడుగుల స్థలాన్ని వదలి ఇంటి నిర్మాణం చేపట్టాల్సినప్పటికీ నిభందనలు బేఖాతరు చేస్తూ క్రింది స్థాయి సిబ్బంది సహాయంతో అక్రమ నిర్మాణం పూర్తి చేశారు. అక్రమార్కులు దీంతో సంతృప్తి చెందకపోగా రోడ్డుపై సుమారు 5అడుగుల మేర ఆక్రమించి ర్యాంపు నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణంపై గతంలో రాజమహేంద్రవరం కమిషనర్ కొరడా ఝులిపించారు. రోడ్డుపై ఉన్న అక్రమ నిర్మాణాన్ని జేసీబి సహాయంతో పెక్కలించి తొలగించిన దాఖలాలు ఉన్నాయి. అయినప్పటికీ అక్రమార్కులు అంగబలం, అర్ధ బలం ఉండడంతో తొలగించిన నిర్మాణాన్ని మరలా పునర్నిర్మాణం చేపట్టారు. స్థానిక అధికారులు సైతం వారికి మద్దతుగా వ్యవహరిస్తున్నారు. అదేరోడ్డులో చిన్న చిన్న నిర్మాణాలు చేపడితే వారిపై స్థానిక అధికారులు మాత్రం హుకుంజారీచేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..

## మేడా చేతుల మీదుగా ముత్యాల రాయుడు సంస్మరణ సభ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, జూన్ 1 మనం న్యూస్ :** మాజీ శాసనమండలి సభ్యులు స్వర్గీయ ముత్యాల ముత్యాల రాయుడు 39వ వర్ధంతి సందర్భంగా ఏజెన్సీ టైగర్ ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి, మేడా మిత్రమండలి మరియు ముత్యాల రాయుడు మిత్రమండలి వాట్సాప్ గ్రూపుల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ సాయంత్రం రాజమహేంద్రవరం ఆర్యాపురంలో నిర్వహించ తలపెట్టిన ముత్యాల రాయుడు సంస్మరణ సభ ఆహ్వాన పత్రాన్ని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఏజెన్సీ టైగర్ కీర్తిశేషులు ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి గౌరవ సలహాదారు మేడా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం ఆర్టీసీ భవన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు తన సంపూర్ణ సహాయ సహకారాలు అందజేయాలని మేడా ఈ సందర్భంగా నిర్వాహకులకు హామీ ఇచ్చారు.ఈ ఆవిష్కరణలో న్యాయవాది సుంకర వెంకట భాస్కర రంగారావు, సీనియర్ సిటిజన్ దేవరపల్లి వెంకటరమణ మూర్తి, తదితర ఆర్ పి సి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాలే మేలు : ఎమ్మెల్సీ జయమంగళ

### నిత్యవసరాలు దుకాణాల వద్దనే పంపిణీ చేస్తాం

### రేషన్ షాప్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ





**కైకలూరు, జూన్ 1, మనం న్యూస్ :** స్థానిక కైకలూరు రిజిస్టర్ ఆఫీస్ పక్కన గల నిత్యవసర సరుకుల చౌక ధర దుకాణాల ( రేషన్ షాపును) ప్రారంభించి రేషన్ కార్డు సభ్యులకు రేషన్ పంపిణీ చేసిన శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జూన్ 1 తారీకు నుండి రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు చౌక ధర దుకాణాల వద్దనే పంపిణీ చేయబడుతుందని, ప్రతి నెల ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు రేషన్ షాపులో నిత్యవసర సరుకులు ఇస్తారని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 4 నుండి 8 గంటల వరకు రేషన్ షాప్ కు వెళ్లి రేషన్ తీసుకోవాల్సిందిగా కోరారు, కూటమి ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఎప్పుడు నిలుస్తుందని, రేషన్ సరుకులు దళారుల చేతుల్లోకి వెళ్ళకుండా మంచి నిర్ణయం తీసుకొని తిరిగి మరల రేషన్ షాపులను ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అలాగే వికలాంగులకు, వృద్ధులకు 65 సంవత్సరాల లోపు వారికి నిత్యవసర సరుకులు ఇంటి వద్దకే వచ్చి అందజేస్తామని, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా చౌక ధర దుకాణాల డీలర్లు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్లకోడుకు మోక్షం - డ్రైన్ ప్రక్షాళన పనులను ప్రారంభించిన ఎన్డీఏ కూటమి నాయకులు





**కైకలూరు,జూన్ 1, మనం న్యూస్ :** స్థానిక కైకలూరు లో ముంపుకు కారణమయ్యే ప్రధాన సమస్య పుల్లవ డ్రైన్, వార్ల కోడు డ్రెయిన్కు మోక్షం కల్పించిన కూటమి ప్రభుత్వం ఎన్నో ఏళ్ళు గా కైకలూరు, ఆటపాక గ్రామాల కు వరదలు వస్తే ముంపుకు గురవ్వుతున్నాయి ముంపు కు ప్రధాన కారణం పుల్లవ డ్రైన్, వార్లకోడు డ్రైన్ల నందు పూడిక తీత చేయకపోవటం ప్రధాన సమస్య అంతేకాకుండా ఆక్రమణలు తొలగించకపోవడం ప్రధాన కారణం గా మారింది. గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు పుల్లవ డ్రైన్ మీద పూడిక తీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఉప్పుటేరు నుండి మొదలుపెట్టి ఆటపాక వరకు పూర్తయిందని, ఆటపాక నుండి ఆచవరం వరకు త్వరలోనే పూర్తవుతుంది అని తెలిపారు. ఈరోజు ఎన్ డి ఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు కలిసి వార్లకోడు డ్రెయిన్ ప్రక్షాళన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ శాసనసభ్యులు కామినేని దూరదృష్టితో పాలన చేస్తారని, చేపట్టిన డ్రెయిన్ల ప్రక్షాళనతో అన్ని చిన్న, పెద్ద డ్రెయిన్లు, కాలువలు అన్నిటిని పూడికలు తీసి, కాలనీ లలో ముంపు నివారణకు అన్ని చర్యలు గత కొంతకాలంగా తీసుకుంటున్నట్టు తెలిపారు. డ్రెయిన్ల ప్రక్షాళనలో భాగంగా ఈ రోజు వార్లకోడు డ్రెయిన్ పనులు కామినేని శ్రీనివాస్ స్వయంగా తమ స్వంత నిధులతో పనులు చేయిస్తున్నారని కూటమి నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకటకృష్ణ, పూల రాజి, వీరభత్తిన సుధా, కీర్తి వెంకటరాం ప్రసాద్ ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

### వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

### జగ్గయ్యపేటలో వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



**జగ్గయ్యపేట జూన్ 1 మనం న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం తెలుగుదేశం, జనసేన , బీజేపీ పార్టీలు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాయని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలోని వైయస్ఆర్ సిపి కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 4వ తేదీన జరగనున్న “వెన్నుపోటు దినం” పోస్టర్ ను నేతలు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా నియోజకవర్గ కేంద్రాలలో “వెన్నుపోటు దినం” కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఈనెల4 వ తేదీ ఉదయం 10:00 గంటలకు స్థానిక వైయస్ఆర్ సీపీ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్, అప్సర థియేటర్ మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరుగుతుందని, అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, సానుభూతిపరులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సంస్కృతి ప్రతిబింబించే విధంగా మసులా ఉత్సవాలు

### మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, జూన్ 1 మనం బ్యూరో :** ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న మసుల ఉత్సవాలకు అన్ని విధాల సహకారం అందించాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులను కోరారు. ఆదివారం సాయంత్రం మంత్రివర్యులు రహదారులు భవనాల అతిథి గృహంలో మసుల ఉత్సవాల ఏర్పాట్లపై చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు మంగినపూడి బీచ్ లో మసుల ఉత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. మచిలీపట్నం చరిత్ర సంస్కృతి ప్రతిబింబించే విధంగా మసులా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలకు రాష్టం నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రముఖులు విచ్చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కయ కింగ్, కెనోయింగు జల క్రీడలు, బీచ్ కబడి , బీచ్ వాలీబాల్ వంటి జాతీయ రాష్ట్రీయ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు మచిలీపట్నంకు వస్తున్నారన్నారు. అంతేకాకుండా పలు ప్రాంతాల నుండి పర్యాటకులు కూడా పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ విధంగా వస్తున్న పలువురు ప్రముఖులు, పర్యాటకులు, క్రీడాకారులతో మచిలీపట్నంలో వివిధ రకాల వ్యాపారాలు ముమ్మరంగా సాగనున్నాయన్నారు. వారికి మచిలీపట్నంలో మంచి వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పించేందుకు హొటల్ యజమానులు, వివిధ రకాల వ్యాపారస్తులు అందరూ మచిలీపట్నం గొప్ప చరిత్ర, సంస్కృతి పేరు నిలబడేలా వంతు సహకారం అందించాలన్నారు. మచిలీపట్నం ఖ్యాతి నలు దిశల వ్యాప్తి చెందేలా అందరూ తోడ్పడాలన్నారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల కమిటీలతో పాటు ప్రైవేటు యాజమాన్యాలతో రాజకీయాలకు అతీతంగా కూడా కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కోనేరు సెంటర్, కోర్టు సెంటర్, లక్ష్మి టాకీస్ సెంటర్ జడ్పీ సెంటర్ వంటి ముఖ్యమైన కూడళ్లలో మసుల ఉత్సవాలకు సంబంధించిన హోర్డింగులను, స్వాగత తోరణాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దారు హరినాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోరపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖులు కుంచె దుర్గాప్రసాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభం..

### వినియోగదారుల ప్రయోజనమే ముఖ్య ఉద్దేశం గా రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభం.

### సాయిరాజ్, పోలవరం తాసిల్దార్..



**పోలవరం, జూన్ 1 మనం న్యూస్ :** వినియోగదారుల సౌకర్యార్థమే, ప్రయోజనమే ముఖ్య ఉద్దేశంగా రేషన్ షాపుల ద్వారా నిత్యవసరకుల పంపిణీ పునః ప్రారంభ కార్యక్రమం మొదలు అయ్యిందని పోలవరం తాసిల్దార్ సాయిరాజ్ అన్నారు. పోలవరం మండలంలో స్థానిక రేషన్ దుకాణం షాపులో ఆదివారం నిత్యావసర సరుకుల పంపిణీ పున ప్రారంభం కార్యక్రమాన్ని స్థానిక కూటమి నాయకులతో పోలవరం తాసిల్దార్ సాయిరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ మాట్లాడుతూ వినియోగదారుల సౌకర్యార్థం, ప్రయోజనమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రతి రేషన్ షాపులో ఒకటో తేదీ నుండి 15 తారీకు వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని, ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు అలాగే సాయంత్రం నాలుగు నుండి రాత్రి ఎనిమిది గంటల వరకు వినియోగదారులు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ తీసుకోవచ్చని ఆయన అన్నారు. అరవై ఐదు ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ మంచి కార్యక్రమాన్ని వినియోగదారులు సమయానుకూలంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు, వీఆర్వోలు గాంధీ, వినయ్, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డు కృష్ణ, టిడిపి నాయకులు కుంచె దొరబాబు, మాజీ పంచాయతీ ఉప సర్పంచ్ మంగిన వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, వల్లభనేని మంగతాయారు, బొరగం వెంకటలక్ష్మి, ఎస్సీ సెల్ నాయకులు పిల్లి నాగరాజు, రేషన్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అద్భుతమైన ప్రయోజనాలను అందించే వేప నూనె.. వాడడం మరిచిపోకండి..!



ఆయుర్వేదంలో వేపకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వేపాకులు, బెరడు, పువ్వులు, పండ్లు.. ఇలా అన్ని భాగాల్లోనూ ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. వాటిని అనేక వ్యాధులను నయం చేసేందుకు భిన్న రకాలుగా ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే వేప నూనె ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగంలో ఉంటుంది. వేప పండ్లపై అధిక పీడనంలో ఒత్తిడి కలిగించడం ద్వారా వేప నూనెను తయారు చేస్తారు. వేప నూనె వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వేప నూనెలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. అజాడిరాక్టిన్, నింబిన్, నింబిడిన్, గెడునిన్, నింబొలైడ్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు వేప నూనెలో ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ కారకాలుగా పనిచేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రోగాలు రాకుండా ఉంటాయి.

ఫంగస్ పెరగకుండా..

వేప నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలు, చర్మ ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వేప నూనెలో యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు, గోర్లు, పాదాలు, గజ్జలు వంటి భాగాల్లో వచ్చే ఫంగస్, ఈస్ట్ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఆయా భాగాల్లో ఉండే దురద, దద్దుర్లు తగ్గిపోతాయి. బ్యాక్టీరియా, ఫంగస్, ఈస్ట్ పెరగకుండా చేసే గుణం వేప నూనెలో ఉంటుంది. అందువల్ల ఆయా చర్మ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. వేప నూనెలో యాంటీ వైరల్ గుణాలు సైతం అధికంగానే ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ నూనె పలు రకాల వైరస్‌లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని తేలింది. దీని వల్ల జ్వరం వంటి వాటిని తగ్గించుకోవచ్చు.

చర్మ సమస్యలకు..

వేప నూనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మొటిమలు ఉండే ప్రాంతంలో ఎరుపుదనం, దురద, వాపులు తగ్గుతాయి. తామర, గజ్జి, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులకు సైతం వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని రాయడం వల్ల వాపులు, దురదలు, మంట తగ్గిపోతాయి. వేప నూనె సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి తేమను అందించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

ఎలాగైనా వాడవచ్చు..

వేప నూనెను వాడడం వల్ల ముఖంపై ఉండే ముడతలు, వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. సహజసిద్ధమైన నిగారింపు వచ్చి యవ్వనంగా కనిపిస్తారు. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలోనూ వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. వేప నూనెను అన్ని రకాల చర్మాలు ఉన్నవారు వాడవచ్చు. ముఖ్యంగా ఆయిల్ స్కిన్ ఉన్నవారు జిడ్డుగా అవుతుందని భయ పడాల్సిన పనిలేదు. దీన్ని వాడితే జిడ్డుగా ఉన్న చర్మం సాధారణ స్థితికి వస్తుంది. అధికంగా స్రవించే నూనెల ఉత్పత్తి తగ్గుతుంది. వేప నూనెను వాడితే పొడి చర్మం తేమగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. వేప నూనెను నేరుగా చర్మంపై రాయవచ్చు. లేదా ఏదైనా పదార్థంలో కలిపి కూడా వాడుకోవచ్చు. పెరుగు, పసుపు, తేనె, నిమ్మరసం, చల్లని పాలు, టమాటా గుజ్జు, బొప్పాయి గుజ్జు, కొబ్బరినూనె వంటి వాటిల్లో కలిపి ఆయా సమస్యలకు ఔషధంగా వాడుకోవచ్చు.

## మహిళల్లో విటమిన్ “డి” లోపం తలెత్తినప్పుడు కనిపించే లక్షణాలు..




మహిళల్లో విటమిన్ “డి” లోపం అనేది ఇటీవల మరింతగా పెరుగుతోంది. దీని లోపం కారణంగా ఎముకలు, కండరాలు, రోగనిరోధక వ్యవస్థ బలహీనతకు దారితీస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో సూర్యకాంతి లభించకపోవడం దీనికి ప్రధాన కారణం. ఇటీవల చైనాలో ఒక మహిళ విటమిన్ “డి” లోపం కారణంగా ఎముక విరిగిపోయిన సంఘటన జరిగింది. ఈ ఘటన విటమిన్ “డి” లోపం ప్రభావాన్ని మనకు బాగా తెలియజేస్తోంది.

విటమిన్-డి లోపం లక్షణాలు ఎలా వుంటాయంటే..?

శరీరంలో అలసట, బలహీనత, ఎముకలు, కీళ్ల నొప్పి, కండరాల బలహీనత, రోగనిరోధక శక్తి తక్కువవడం, జుట్టు రాలడం, గాయాలు నెమ్మదిగా మానడం. మానసిక స్థితిలో మార్పులు, డిప్రెషన్,

విటమిన్ “డి” లోపం వల్ల వచ్చే సమస్యలు..

విటమిన్ డి లోపం ఎముకల బలహీనతకు దారితీస్తుంది. దీని కారణంగా పెద్దలలో ఆస్టియోపోరోసిస్, పిల్లల్లో రికెట్స్ వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. రోగనిరోధక శక్తి తక్కువవడంతో సులభంగా జబ్బులు వచ్చే అవకాశమూ ఉంది. కండరాల నొప్పులు, బలహీనత, అలాగే మానసిక ఆరోగ్యంలోనూ మార్పులు కనిపిస్తాయని డాక్టర్లు చెబుతున్నారు.

ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.